# భారత ఆర్థిక వ్యవస్థ

## జాతీయాదాయం, భావనలు

జాతీయాదాయం అనేది ప్రవాహం (flow), నిల్వ (stock) కాదు. 'ఒక దేశంలో ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తయిన అంతిమ వస్తుసేవల మార్కెట్ విలువనే జాతీయాదాయం అంటారు'. లేదా 'నిర్ణీత కాలంలో, ఒక దేశంలో సాధారణ నివాసితులతో (normal residents) ఉత్పత్తయిన అన్ని అంతిమ వస్తుసేవల మార్కెట్ విలువను జాతీయాదాయంగా చెప్పవచ్చు'. అంటే ఈ ఉత్పత్తి దేశం లోపల కానీ, వెలుపల కానీ జరిగిందై ఉండొచ్చు.

**నిర్ణయించే అంశాలు:**

ఒక దేశ జాతీయాదాయాన్ని కింది అంశాలు నిర్ణయిస్తాయి.

- సహజ వనరులు, భౌగోళిక పరిస్థితులు
- సాంకేతిక పరిజ్ఞానం
- ఉత్పత్తికారకాల నాణ్యత, పరిమాణం
- ఆ దేశ ఆర్థిక, రాజకీయ పరిస్థితులు

**జాతీయాదాయ భావనలు**

- స్థూల దేశీయోత్పత్తి (GDP) → Gross Domestic product
- స్థూల జాతీయోత్పత్తి (GNP) → Gross National Product
- నికర దేశీయోత్పత్తి (NDP) → Net Domestic Product
- నికర జాతీయోత్పత్తి (NNP) → Net National Product

**మార్కెట్ ధరల్లో, ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా వీటిని చెప్పినప్పుడు కిందివిధంగా చూపించవచ్చు.**

- మార్కెట్ ధరల్లో స్థూల దేశీయోత్పత్తి ($GDP_{MP}$)
- మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి ($GNP_{MP}$)
- మార్కెట్ ధరల్లో నికర దేశీయోత్పత్తి ($NDP_{MP}$)
- మార్కెట్ ధరల్లో నికర జాతీయోత్పత్తి ($NNP_{MP}$)
- ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తి ($GDP_{FC}$)
- ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి ($GNP_{FC}$)
- ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా నికర దేశీయోత్పత్తి ($NDP_{FC}$)
- ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి ($NNP_{FC}$)

గమనిక: M.P. – మార్కెట్ ధరలు (Market Prices)

F.C. – ఉత్పత్తికారకాల వ్యయాలు (Factor Cost)

**స్థూల దేశీయోత్పత్తి (మార్కెట్ ధరల్లో):** GDP అనేది ఒక సంవత్సర కాలంలో జరిగే ఉత్పత్తి ప్రవాహాన్ని తెలుపుతుంది.

- $GDP_{MP}$ = ధర × అంతిమ వస్తుసేవల పరిమాణం
- $GDP_{MP}$ అంటే ఉత్పాదిత విలువ కాదు. దీని నుంచి మధ్యంతర వినియోగాన్ని తీసివేయాలి.
- దేశీయ అంటే ఆ దేశ భౌగోళిక సరిహద్దుల్లోనే ఆ దేశీయులు కానీ, విదేశీయులు కానీ చేసే ఉత్పత్తి.





www.eenadupratibha.net

- స్థూల విలువలో తరుగుదల కూడా కలిసి ఉంటుంది.
- మార్కెట్ ధరలు అంటే పరోక్ష పన్నులు కలిసి, సబ్సిడీ మినహాయించి ఉండే ధరలు.
- $GDP_{MP}$ అనేది దేశీయ భూభాగానికి చెందింది. కాబట్టి నికర విదేశీకారక ఆదాయాన్ని మినహాయించాలి.
- స్థూల దేశీయోత్పత్తి (మార్కెట్ ధరల్లో) = దేశీయ భూభాగ ఉత్పాదక విలువ – మధ్యంతర వినియోగం
- $GDP_{MP}$ = మొత్తం చేర్చిన విలువ (Sum total of value added)

**స్థూల జాతీయోత్పత్తి (మార్కెట్ ధరల్లో):** ఒక దేశ జాతీయులు ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తి చేసిన అంతిమ వస్తుసేవల మార్కెట్ విలువ. అంటే ఉత్పత్తి అనేది దేశం లోపల కానీ, వెలుపల కానీ జరగొచ్చు.

- GDP కి నికర విదేశీకారక ఆదాయాన్ని (NFIA) చేరిస్తే GNP వస్తుంది.
- $GNP_{MP} = GDP_{MP} +$ NFIA (Net Factor Income from Abroad)

  $= GDP_{MP} + (R - P);$

  R = Receipts, P = Payments

**నికర దేశీయోత్పత్తి (మార్కెట్ ధరల్లో):** మార్కెట్ ధరల్లో స్థూల దేశీయోత్పత్తి నుంచి తరుగుదలను (స్థిర మూలధన వినియోగం – CFC) తీసివేస్తే నికర దేశీయోత్పత్తి వస్తుంది.

- $NDP_{MP} = GDP_{MP} -$ తరుగుదల (Depreciation)

  $= GDP_{MP} -$ స్థిర మూలధన వినియోగం (Consumption of Fixed Capital – CFC)

**నికర జాతీయోత్పత్తి (మార్కెట్ ధరల్లో):** మార్కెట్ ధరల్లో స్థూలజాతీయోత్పత్తి నుంచి తరుగుదలను మినహాయిస్తే $NNP_{MP}$ వస్తుంది.

- నికర అంటే తరుగుదలను మినహాయించడం.
- జాతీయ అంటే దీనిలో NFIA కలిసి ఉంటుంది.
- $NNP_{MP} = GNP_{MP} - D$ (తరుగుదల)

  $= NDP_{MP} +$ NFIA

**ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తి:** $GDP_{MP}$ కి $GDP_{FC}$ కి తేడా నికర పరోక్ష పన్నులు.

- దేశీయ భూభాగంలో అన్ని కారకాలు ఆర్జించిన ఆదాయాన్ని తెలుపుతుంది. దీనిలో తరుగుదల కూడా కలిసి ఉంటుంది.
- $GDP_{FC} = GDP_{MP} -$ నికర పరోక్ష పన్నులు (Net Indirect Taxes)
- నికర పరోక్ష పన్నులు అంటే పరోక్ష పన్నుల నుంచి సబ్సిడీలను తీసివేయడం (Indirect Taxes – Subsidies)
- $GDP_{FC} = GDP_{MP} -$ (పరోక్ష పన్నులు – సబ్సిడీలు)

  $= GDP_{MP} -$ పరోక్ష పన్నులు + సబ్సిడీలు

**ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి:** మార్కెట్ ధరల్లో GNP నుంచి నికర పరోక్ష పన్నులను తీసివేస్తే $GNP_{FC}$ వస్తుంది.

- $GNP_{FC} = GNP_{MP} -$ పరోక్ష పన్నులు + సబ్సిడీలు

**ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా నికర దేశీయోత్పత్తి:** మార్కెట్ ధరల్లో నికర దేశీయోత్పత్తి నుంచి నికర పరోక్ష పన్నులు తీసివేస్తే $NDP_{FC}$ వస్తుంది.

- $NDP_{FC} = NDP_{MP} -$ నికర పరోక్ష పన్నులు

  $= GDP_{FC} -$ తరుగుదల

**ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి (లేదా) జాతీయాదాయం:** $NNP_{FC}$ నే జాతీయాదాయం అంటారు.

- ✪ $GNP_{FC}$ నుంచి తరుగుదలను తీసివేస్తే $NNP_{FC}$ వస్తుంది.
- ✪ $NNP_{MP}$ నుంచి నికర పరోక్ష పన్నులు తీసివేస్తే $NNP_{FC}$ వస్తుంది.
- ✪ $NNP_{FC} = NNP_{MP}$ – నికర పరోక్ష పన్నులు

$= GNP_{FC} - D$

$= NDP_{FC} + NFIA$

పైన తెలిపిన వివిధ భావనల ఆధారంగా జాతీయాదాయం లేదా ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తిని కిందివిధంగా తెలుపవచ్చు.

$\Rightarrow NNP_{FC} / NI = GDP_{MP} + NFIA - D$ – నికర పరోక్ష పన్నులు (Net Indirect Taxes)

$= GDP_{MP} + (R - P) - D - IT + Subsidies$

పై జాతీయాదాయానికి బదిలీ చెల్లింపులను (వృద్ధాప్య ఫించన్లు మొదలైనవి) చేరిస్తే Disposable Income వస్తుంది.

- ✪ Disposable Income = Income + Net Current Transfers.
- ✪ Net Current Transfers అంటే వచ్చిన బదిలీ చెల్లింపుల నుంచి చెల్లించిన బదిలీ చెల్లింపులను తీసివేయగా మిగిలినవి.
- ✪ జాతీయాదాయానికి సంబంధించి కొన్ని సర్దుబాట్లు చేయడం ద్వారా ప్రైవేటు ఆదాయం, వ్యష్టి ఆదాయం (Personal Income), వ్యయార్హ ఆదాయం (Personal disposable Income) పొందవచ్చు.
- ✪ Private Income = National Income – Income from property and enterpreneuership accruing to the Govt. – Savings of non-Departmental enterprises + Interest on National debt + Net Current Transfers from Govt + Net Current transfers from abroad.
- ★ వ్యష్టి ఆదాయం (Personal Income) = ప్రైవేట్ ఆదాయం – కార్పొరేట్ పన్నులు – విదేశీ కంపెనీల పంచిపెట్టని లాభాలు

**వ్యయార్హ వ్యష్టి ఆదాయం:** వ్యష్టి ఆదాయం నుంచి వ్యష్టి పన్నులు, ఇతర చెల్లింపులు పోగా మిగిలినవి.

- ✪ వ్యయార్హ వ్యష్టి ఆదాయం (Personal disposable Income) = వ్యష్టి ఆదాయం – వ్యష్టి పన్నులు – ప్రభుత్వ పరిపాలన పరమైన రాబడులు (Fees, penalties)

వ్యయార్హ ఆదాయం = వినియోగం + పొదుపు

**తలసరి ఆదాయం (Percapita Income):** జాతీయాదాయాన్ని జనాభాతో భాగిస్తే వచ్చేది తలసరి ఆదాయం.

- ✪ $\text{తలసరి ఆదాయం (PCI)} = \dfrac{\text{జాతీయాదాయం (NI)}}{\text{జనాభా}}$

## ప్రముఖుల నిర్వచనాలు

- ★ 'ఒక సమాజానికి విదేశాల నుంచి వచ్చే ఆదాయంతో సహా ద్రవ్యంతో కొలవడానికి వీలైన ఆదాయమే జాతీయాదాయం'. – పిగూ
- ★ 'దేశంలోని వివిధ ఉత్పాదక వనరుల ద్వారా ఉత్పత్తై, ఏటా అంతిమ వినియోగదారులను చేరే వస్తుసేవల మొత్తం నికర విలువ లేదా దేశ మూలధన వస్తువులకు జతచేసిన నికర విలువను జాతీయాదాయం' అంటారు. – కుజ్నెట్స్
- ★ 'సహజ వనరుల సహాయంతో ఒక దేశంలో శ్రమ, మూలధనాన్ని ఉపయోగించి ప్రతి సంవత్సరం ఉత్పత్తి చేసే భౌతిక, అభౌతిక వస్తుసేవలతో కూడుకున్న నికర వస్తుసేవల వాస్తవిక ఆదాయాన్ని జాతీయాదాయం అనొచ్చు' – మార్షల్
- ★ 'భౌతిక, మానవ సంపద సేవల ద్వారా సమకూరే ఆదాయమే జాతీయాదాయం'. – ఫిషర్

## మాదిరి ప్రశ్నలు

1. జాతీయాదాయం అంటే ఏమిటి?

1) స్థూల దేశీయోత్పత్తి
2) స్థూల జాతీయోత్పత్తి
3) ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా నికర దేశీయోత్పత్తి
4) ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి

2. కిందివాటిలో చలన (Flow) కారకం ఏది?

1) సంపద
2) ఆదాయం
3) జనాభా
4) పొదుపు

3. ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొని, ఇతర వస్తువుల ఉత్పత్తికి దోహదపడే వస్తువులను ఏమంటారు?

1) వినియోగ వస్తువులు
2) అంతిమ వస్తువులు
3) మధ్యంతర వస్తువులు
4) నశ్వర వస్తువులు

4. నికర పరోక్ష పన్నులు అంటే ఏమిటి?

1) పరోక్ష పన్నులు – సబ్సిడీలు
2) పరోక్ష పన్నులు + సబ్సిడీలు
3) ఆదాయం – పరోక్ష పన్నులు
4) ఆదాయం + పరోక్ష పన్నులు

5. కిందివాటిలో అంతిమ వస్తుసేవలు ఏవి?

1) ఎలక్ట్రానిక్ ఉపకరణాలు
2) యంత్రాలు
3) భవనాలు
4) అన్నీ

6. కిందివాటిలో మధ్యంతర వస్తువులకు ఉదాహరణ .....

1) విత్తనాలు
2) ఎరువులు
3) సిమెంట్
4) అన్నీ

7. ఒక సంవత్సర కాలంలో వేతనాలు, బాటకం, వడ్డీ, లాభాల రూపంలో ఒక దేశ నివాసితులు సృష్టించే ఉత్పత్తికారకాల ఆదాయాన్ని జాతీయాదాయం అంటారు అని పేర్కొన్నది .....

1) కేంద్ర గణాంక సంస్థ (CSO)
2) జాతీయాదాయ కమిటీ (NIC)
3) సైమన్ కుజ్నెట్స్
4) ఇర్వింగ్ ఫిషర్

8. స్థిర మూలధన వినియోగాన్ని ఏమంటారు?

1) ఉత్పత్తి
2) తరుగుదల
3) మూలధన వినియోగం
4) ఏవీకావు

9. నికర విదేశీ కారక ఆదాయం అంటే ఏమిటి?

1) విదేశాల నుంచి వచ్చే కారక ఆదాయం
2) విదేశాలకు చెల్లించే కారక వ్యయం
3) విదేశాల నుంచి వచ్చే కారక ఆదాయం + విదేశాలకు చెల్లించే కారక వ్యయం
4) విదేశాల నుంచి వచ్చే కారక ఆదాయం (R) – విదేశాలకు చెల్లించే కారక వ్యయం (P)

10. ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం అంటే .....

1) మార్కెట్ ధరల్లో ఆదాయం – నికర పరోక్ష పన్నులు
2) ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం + నికర పరోక్ష పన్నులు
3) మార్కెట్ ధరల్లో ఆదాయం – ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం
4) పరోక్ష పన్నులు – సబ్సిడీలు

www.eenadupratibha.net

**11.** మార్కెట్ ధరల్లో ఆదాయం అంటే ఏమిటి?

1) మార్కెట్ ధరల్లో ఆదాయం – నికర పరోక్ష పన్నులు

2) ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం – నికర పరోక్ష పన్నులు

3) మార్కెట్ ధరల్లో ఆదాయం – ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం

4) పరోక్ష పన్నులు + సబ్సిడీలు

**12.** $GDP_{MP}$ కి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) ఇది ప్రదేశానికి ప్రాధాన్యం ఇస్తుంది.

2) దేశీయ భూభాగంలో జరిగే ఉత్పత్తిని తెలుపుతుంది.

3) దీన్ని దేశీయులు కానీ, విదేశీయులు కానీ చెయొచ్చు

4) పైవన్నీ

**13.** $GNP_{MP}$ కి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) ఆ దేశ ప్రజలు చేసే ఉత్పత్తిని తెలుపుతుంది.

2) ఇది ప్రదేశానికి ప్రాధాన్యం ఇస్తుంది.

3) ఇది పౌరులకు ప్రాధాన్యం ఇస్తుంది.

4) 1, 3 సరైనవి.

**జవాబులు**

1-4; 2-2; 3-3; 4-1; 5-4; 6-4; 7-1; 8-2; 9-4; 10-1; 11-2; 12-4; 13-4.

**రచయిత: దాడి నారాయణరావు**

www.eenadupratibha.net